# మహిళా సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**మల్యా తండా లో వివో భవన నిర్మాణానికి భూమి పూజ**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు**





పర్వతగిరి జూన్ 20 ( వుదయం ప్రతినిధి ): గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, వారి సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్.నాగరాజు అన్నారు. శనివారం పర్వతగిరి మండలం మాల్యా తండా లో గ్రామ సమాఖ్య సంఘ భవనం నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి, కొబ్బరి కొట్టి శంకుస్థాపన చేశారు. వివో మహిళ సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం ద్వారా మహిళలకు మరింత భరోసా లభిస్తుందని, ఆత్మగౌరవంతో ఇక్కడ రెగ్యులర్ సమావేశాలు నిర్వహించుకుని స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తారని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పనుల్లో నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేస్తాం పూర్తి చేయుటకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ మంజుల – శ్రీనివాస్, మండల సమైక్య అధ్యక్షురాలు, జిల్లా సమైక్య కోశాధికారి స్వప్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్,మాజీ జడ్పీటీసీ బానోత్ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ హేము, వివిధ గ్రామాల సర్పంచులు, ఏపీఎం,సీసీలు, వివోఏలు, ముఖ్యనాయకులు కార్యకర్తలు, మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

**ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకం**



మహాదేవపూర్ జూన్ 20(వుదయం ప్రతినిధి)ప్రజాస్వామ్య పరిరక్షణ లో ఓటు హక్కు కీలకమని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో నిర్వహించే ఎస్ ఐ ఆర్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండి ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా తమ వద్దకు వచ్చే ప్రభుత్వ అధికారులకు సహకరించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని తెలిపారు. తమ పేరు ఓటరు జాబితాలో పరిశీలించి తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని తెలిపారు. సర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే ఇంటింటి సర్వేలో పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకుంటూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరూ సర్ పై అవగాహన కలిగి ఉండి బంధువులు స్నేహితులకు అవగాహన కల్పించి సర్ ప్రక్రియలో పాల్గొనేలా సూచనలు చేసి ఓటు హక్కును కాపాడుకోవడానికి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు వివరాల కోసం తమ పరిధిలోని బిఎల్ఓ లను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదల సొంత ఇంటి కల సహకారం

**మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం.**
**పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంతో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.**
**ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.**

పర్వతగిరి , జూన్ 20 ( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండలం గుగులోత్ తండా గ్రామంలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అధేశాల మెరాకు బానోత్ ద్వాలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోత్ గమ్మి వీరన్న గారితో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంతో గృహప్రవేశం చేసిన భాను ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, సభండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వమని, పేద ప్రజల సొంతింటి కల సహకారం కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ వారి కళలను నెరవేరుస్తున్న, కుల, మత బెదం లేకుండా, పార్టీల భేదం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరాయంగా కృషి చేస్తా ఉన్నదన్నారు.



పర్వతగిరి మండలంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇల్లు, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, సన్న బియ్యం, 500 లకు గ్యాస్ , రేషన్ కార్డు, సన్నా వారి ధాన్యం 500బోనస్ వంటి పథకాలకు దళారీ వ్యవస్థ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికారులతో నిరంతరంగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి చెందేలా కృషి చేస్తా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ'అధ్యక్షులు గుగులోత్ చందు, గ్రామ కార్యదర్శి అరుణ, ఉప సర్పంచ్, ఎస్టి సెల్ అధ్యక్షులు భానోత్ భాస్కర్ నాయక్ ,బోట్ల వెంకన్న, వార్డ్ సభ్యులు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రోడ్డుకి ట్రంప్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ నల్ల జెండాలతో ప్రదర్శన.




దమ్మపేట జూన్ 20 (వుదయం ప్రతినిధి ): హైదరాబాద్ ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ ప్రాంతంలోని అమెరికన్ కాన్సులేట్ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు అమెరికా అధ్యక్షులు డ్రోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్అన్నారు . ముఖ్యమంత్రి ఈనిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్ల జెండాలతో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ నేడు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడానికి ప్రజల, కార్మికుల మీద యుద్ధాలను, యుద్ధ భారాలను రుద్దుతున్నది. ప్రపంచ ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నది. మనదేశం మీద ట్రంప్ ఆంక్షలు ప్రపంచ,భారత దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయి. ట్రంప్ చర్యలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ సహకారం తోడవటంతో, ఆ చర్యలను ఖండించకుండ, మౌనంగా ఉండటం వల్ల మన దేశం కూడా నష్టపోతున్నది. మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదంతో అంటకాగుతూ దేశ స్వాతంత్ర్యాన్ని,సార్వభౌమత్వానికి భంగం కల్గిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ రోడ్ కి ట్రంప్ పేరు పెట్టి తన గురు భక్తి చాటుకుంది.

బిజెపి బాటలోనే ఈ నిర్ణయం వుండటం అత్యంత ఆక్షేపణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు,అనిల్, నాగరాజు, మదు, పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా



పినపాక: జూన్ 20వుదయం ప్రతినిధిపినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.

యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్, జానారెడ్డి జన్మదిన వేడుకలు

**రెడ్ హౌస్‌లో ఘనంగా నిర్వహణ – పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు హాజరు**



సూర్యాపేట జూన్: 20 వుదయం ప్రతినిధిజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్‌లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గార్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆర్మీలో పైలట్‌గా, రాష్ట్రపతి భవన్‌లో రక్షణ అధికారిగా సేవలందించి రాజీవ్ గాంధీ సలహా మేరకు కోదాడ నుంచి ఎమ్మెల్యేగా రాజకీయాల్లోకి వచ్చారని గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లోనూ గెలుపొందుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా పనిచేసి, నేడు క్యాబినెట్ మంత్రిగా వేల కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి జిల్లాను సస్యశ్యామలం చేశారని కొనియాడారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం 16 శాఖలకు మంత్రిగా పనిచేసి కాంగ్రెస్‌కు విశేష సేవలు అందించారని, నేడు ఆయన కుమారులు ఒకరు ఎంపీగా, మరొకరు ఎమ్మెల్యేగా పార్టీకి సేవలందిస్తున్నారని రాజేశ్వరరావు, అంజాద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహ్మద్ అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మాజీ పట్టణ అధ్యక్షుడు భైరు వెంకన్న గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్లు నాగుల వాసు, సయ్యద్ తన్వీర్ హుస్సేన్, చిలుముల సునీల్ రెడ్డి, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, కుంభం రాజేందర్, గుణగంటి హేమ సతీష్, పిల్లల భవాని రమేష్ నాయుడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, నాయకులు అక్కినేపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, సాజిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లిలో అభివృద్ధి పనులు

**రూ.1.73 కోట్ల పనులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన**



చర్ల, జూన్ 20:(వుదయం ప్రతినిధి) భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చర్ల మండల పరిధిలోని దేవరపల్లి గ్రామపంచాయతీలో రూ. 1.73 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు .

చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రజా ఉపయోగ భవనాలు వంటి కీలక అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈదయ్య, సర్పంచ్ తెల్లం సుజాత,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు చీమలమరి మురళీకృష్ణ, పున్నం రామకృష్ణ, నానిబాబు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పినపాక కేజీబీవీలో గెస్ట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం...



పినపాక: జూన్ 20 వుదయం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేజీబీవీ కళాశాల పినపాక నందు టీచింగ్ పోస్టుల కొరకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల స్పెషల్ ఆఫీసర్ వి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు పీజీ సి ఆర్ టి మ్యాథమెటిక్స్ 01, పీజీ సిఆర్టి కెమిస్ట్రీ 01 మొత్తం రెండు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అన్ని కులాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యా అర్హతలు 1. పీజీ సిఆర్టి మ్యాథమెటిక్స్ పోస్ట్ కొరకు పీజీ మ్యాథ్స్2, బీఈడీ 3, డిగ్రీలో మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా పీజీ సిఆర్టి కెమిస్ట్రీ కొరకు విద్యార్హత 1, పీజీ కెమిస్ట్రీ,2, బీఈడీ3, డిగ్రీలో ఒక సబ్జెక్టు కెమిస్ట్రీ గా ఉండాలి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులై ఉండాలి. మెరిట్ లిస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయబడును అని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తును 22 .6 .2026 నుండి 24 .6 .2026 సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాల నందు అందించగలరని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# చలువాది చిన్న కృష్ణమూర్తి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మిత్రులు.





మధిర, జూన్ 20,వుదయం ప్రతినిధి: మధిర పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, ప్రముఖ కిరాణా వ్యాపారి,అందరితో ఆప్యాయంగా మెలిగే వ్యక్తిగా గుర్తింపు పొందిన చలువాది చిన్న కృష్ణమూర్తి దశదిన కర్మ కార్యక్రమం ఆయన కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్న కృష్ణమూర్తి మిత్రులు,బంధువులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సౌమ్య స్వభావం,సేవాభావం,అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిత్వాన్ని స్మరించుకుంటూ,ఆయన మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. చిన్న కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డోకుపర్తి సత్యం బాబు,యార్లగడ్డ నరసింహారావు, కొత్తూరు రమణ,పల్లపోతు ప్రసాదరావు,చారుగుండ్ల నరసింహా మూర్తి,కొల్లాశ్రీనివాసరావు,కొల్లారామకృష్ణ,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్,కాజా చక్రధర్ రావు, నేరెళ్లశ్రీనివాసరావు,కోనాసుబ్బారావు,పల్లపోతు గోపాలకృష్ణ మూర్తి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ రైస్ పేట కాలనీలో ప్రీ-ప్రైమరీ విభాగం ప్రారంభం

**టీచర్, ఆయా నియామకాలకు ఎంపిక పూర్తి**



చర్ల, జూన్ 20:(వుదయం ప్రతినిధి) చర్ల మండలంలోని రైస్‌పేట కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" సమావేశం కమిటీ చైర్మన్ లలిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పి.వి. రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విభాగాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ విభాగం కోసం టీచర్, ఆయా పోస్టులు మంజూరైనట్లు ఎంఈఓ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను స్థానికత, అర్హత, మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక చేపట్టినట్లు వెల్లడించారు. కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ప్రీ-ప్రైమరీ టీచర్, ఆయా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

తదుపరి ఎంఈఓ మాట్లాడుతూ 3, 4 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరినీ ప్రీ-ప్రైమరీ విభాగంలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పలకలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, పుష్టికర ఆహారం అందిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, స్వచ్ఛమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యంపై కాంగ్రెస్ దగ నయవంచన మోసానికి కేరాఫ్ కాంగ్రెస్ : లింగాల కమల్ రాజు




మధిర,జూన్20, వుదయం ప్రతినిధి:మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో లింగాల కమల్ రాజు మాట్లాడుతూ గతంలో 33 రకాల సన్న వడ్లకు ఇచ్చే బోనస్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు రకాల కే కుదించి రైతు కంట కన్నీరు తెప్పిస్తున్నదని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టినారు. అధికారం కోసం రైతులు అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అన్ని రకాల సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తాము అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక తెప్ప తగలేసినట్లు ఉంది కాంగ్రెస్ వ్యవహారము అని అన్నారు. కాంగ్రెస్ డిఎన్ఏ లోనే మోసం ఉన్నదని విమర్శించినారు. కాంగ్రెస్ అలాగే ఎరువుల కోసం కళ్ళు కాయలు కాసేలా చేసి లైన్లో నిలబెట్టి అది కూడా ఇవ్వటం చేతగాక ఎటువంటి ప్రణాళిక లేక యూరియా ని తీసుకువచ్చి రైతుల కంట కన్నీరు పెట్టిస్తుంది ఇప్పుడు సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం చేతగాక కేంద్ర ప్రభుత్వంపై సాకులు చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తమ చేతకానితనాన్ని బయట పెట్టుకుంటున్నారు అని ఘాటుగా విమర్శించినారు. కేవలం ఖమ్మం జిల్లాలోనే ఈ వానాకాలం సీజన్లో 3.20 లక్షల ఎకరాలలో సన్నాల వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచన వేశారని ప్రతి గింజను రైతుల వద్ద నుండి కొనాలని లేనియెడల రైతులతో ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తాము అని హెచ్చరించినారు. ఈ సమావేశంలో మధిర మేజర్ సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ మధిర మున్సిపాలిటీ బీఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ వైవిఅప్పారావు రాయపట్నం సర్పంచి కంచం గోపి, టిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు,బొగ్గుల భాస్కర్ రెడ్డి పల్లపోతు వెంకటేశ్వరరావు వంకాయలపాటినాగేశ్వరావు ,మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి, బిఆర్ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు అయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి కటికల సత్యనారాయణ రెడ్డి, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, బొగ్గుల వీరారెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, రాయుడి భద్రయ్య, మొరుబోయిన ప్రసాద్, పరిటాల పూర్ణచంద్రరావు నాగులవంచ రామారావు, కోట కోటేశ్వరరావు ఆరుద్ర కొండలరావు, నీలం రమేష్, అబ్బూరి రామన్, జల్లా ప్రవీణ్, దిల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# పలిమెల పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

పలిమెల జూన్ 20 (వుదయం ప్రతినిధి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామంలో అక్రమ కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నివారణ లక్ష్యంగా శనివారం ఉదయం పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆదేశాల మేరకు మహదేవపుర్ సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, పలిమెల ఎస్హెచ్ఓ సాయి శశాంక్ , మహదేవ్పూర్ ఎస్ఐలు సాంబమూర్తి, జె. రమేష్, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, మరియు పోలీసు సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల వివరాలను సేకరించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా 5 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు, మొత్తం 30 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 5 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులతోపాటు ఇతర రికార్డులను పరిశీలించారు. గ్రామంలో గుడుంబా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుడుంబా సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదల మరియు సామాజిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. ప్రజల సహకారంతో గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని, ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ అధికారులు తెలిపారు

# పోచంపల్లి శ్రీనివాస్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే రేవూరి దిష్టిబొమ్మ దహనం.




పరకాల, జూన్ 20: (వుదయం ప్రతినిధి): వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా అభ్యున్నతి, సామాజిక సంక్షేమం లక్ష్యంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కొక్కిరాల రాకేష్ రావు ఆధ్వర్యంలో పరకాలలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా పార్టీలకతీతంగా మహిళల సాధికారత, విద్య, ఆరోగ్యం మరియు సామాజిక అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను రాజకీయ కోణంలో విమర్శించడం సరికాదని నిరసనకారులు పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై నోటికొచ్చినట్లు మాట్లాడటం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొక్కిరాల రాకేష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు పోచంపల్లి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు మద్దతుదారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సామాజిక సేవను రాజకీయాలకు అతీతంగా చూడాలని, మహిళా అభ్యున్నతి కోసం జరుగుతున్న కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

# పర్వతగిరి మండలం లో పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన

## - మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు.



పర్వతగిరి, జూన్ 20 ( వుదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండలం లోని పలుగ్రామాల్లో మృతుల కుటుంబాలను మాజీ జడ్పీటీసీ, సీనియర్ రాజకీయ నాయకులు మేడిశెట్టి రాములు శనివారం ఓదార్చారు. మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీనాయకులు చాకలి రాములు మృతి చెందగా బౌతిక కాయాన్ని సందర్శించి, పర్వతగిరి లో అంకతిమల్లేశం బౌతిక కాయం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు, దౌలత్ నగర్ లో ఇటీవల తాటిచెట్టు పైనుండి పడి మరణించిన దొనికెన శ్రీనివాస్ కుటుంబాన్ని, పర్వతగిరి లో ఇటీవలే మరణించిన మంచాలరామక్రిష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం చేసి, జంగ ఎల్లమ్మ దశదినఖర్మలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని రాములు కోరారు. ఆయన వెంట ప్యాక్స్ వైస్ చైర్మన్ సందెలనవీన్, మాజీ వైస్ యంపీపీ గంగాధర్ రావు, మాజీ జడ్పీ సభ్యులు మహ్మద్ సర్వర్, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్, ఆదొండ బిక్షపతి,
మాజీ వార్డు సభ్యులు కంటెం ఏకాంతం, నాయకులు దొనికి కొమురయ్య, కంటెం సుధాకర్ కొండావెంకన్న,రాంమ్మూర్తి, కుమార్, ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పనుల పరిశీలన - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## 4 మండలాల్లో 14,100 ఎకరాలకు సాగునీరు - రూ.394 కోట్లతో ప్రాజెక్టు





సూర్యాపేట జిల్లా జూన్ 20(వుదయం ప్రతినిధి)చింతలపాలెం మండలం బుగ్గ మాధవరం వద్ద రూ.394 కోట్లతో నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం పరిశీలించారు. ముందుగా అండర్ గ్రౌండ్ పంప్ హౌస్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం సమావేశంలో మాట్లాడారు. కృష్ణా నదిపై నిర్మిస్తున్న ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4 మండలాల్లో 14,100 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామంలో 2,494 ఎకరాలకు, రామాపురంలో 3,826 ఎకరాలకు, చింతలపాలెం మండలం హుజూర్నగర్లో 149 ఎకరాలకు, దొండపాడులో 1,589 ఎకరాలకు, కోదాడ మండలం గణపవరంలో 2,437 ఎకరాలకు, కూచిపూడిలో 1,060 ఎకరాలకు, ఎర్రవరం, రామలక్ష్మి పురం, బిక్య తండాలో 1,634 ఎకరాలకు, తొగర్రాయిలో 831 ఎకరాలకు, చిలుకూరు మండలంలో 80 ఎకరాలకు సాగునీరు అందిస్తామని వివరించారు. ప్రాజెక్టు కోసం 35 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి నష్టపరిహారంగా రూ. 17.50 కోట్లు చెల్లించామని మంత్రి వెల్లడించారు. ప్రాజెక్టును నాణ్యతతో, ఎలాంటి లోపాలు లేకుండా త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఇరిగేషన్ ఎస్ఈ నాగభూషణం, డీసీసీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, వంగవీటి రామారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ 20(వుదయం ప్రతినిధి)నియోజకవర్గ పరిధిలోని 30 నుంచి 40 ప్రభుత్వ పాఠశాలల్లో ఆగస్టు నాటికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.
శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంత్రి సందర్శించారు. అనంతరం ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాలలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి కేవలం నిర్మాణాల్లో కనిపించదని, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని అన్నారు. అందుకే విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఐటీ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించేలా తీర్చిదిద్దడమే ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను తన సొంత నిధులతో విమానంలో ఢిల్లీ పర్యటనకు పంపిస్తామని తెలిపారు. గత ఏడాది తిప్పర్తి పాఠశాల విద్యార్థులు 97 నుంచి 98 శాతం మార్కులు సాధించగా, వారిని విమానంలో విశాఖపట్నం తీసుకెళ్లి అరకు సహా పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు. ప్రతీక్ పాఠశాలలో వచ్చే నెలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధించే ప్రత్యేక ల్యాబ్‌ను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 600కు చేరడంతో ఇకపై కొత్త ప్రవేశాలు తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు హరే రామ హరే కృష్ణ సంస్థ సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నల్గొండ నియోజకవర్గంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, డ్యూయల్ డెస్కులు, కంప్యూటర్లు తదితర సౌకర్యాలు కల్పించి పైలట్ ప్రాతిపదికన మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా పదో తరగతిలో 95 శాతానికి పైగా మార్కులు సాధించే విద్యార్థులకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇంటర్, మెడిసిన్, ఐఐటీ కోచింగ్‌లకు ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని సూచించారు. అనంతరం ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాలలను పరిశీలించిన మంత్రి విద్యార్థుల సంఖ్య, మౌలిక సదుపాయాలు, గదుల కొరతపై ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 800 మంది, ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 900 మంది విద్యార్థులు ఉన్నారని, అదనపు గదులు అవసరమని ప్రిన్సిపాళ్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని, విద్య ద్వారానే వారి భవిష్యత్తు మారుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. రాజేందర్, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ. ఉపేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంతం పై అవగాహన లేనివారు ఆలయం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది

## మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 20(వుదయం జిల్లా ప్రతినిధి)ఈ ప్రాంతం పై అవగాహన లేనివారు కాళేశ్వరం ఆలయం పై మాట్లాడడం విడ్డూరంగా ఉందని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం ముందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సంబంధం లేనివారు ఈ ప్రాంతం పై అవగాహన లేనివారు కాళేశ్వరం ఆలయం పై మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు ఈ ప్రాంతంలో మంత్రి అభివృద్ధి పేరిట శిలాఫలకాలు ఆవిష్కరణలు చేయడం తప్ప నిర్మాణ పనులు చేపట్టడం లేదని ప్రభుత్వ ఖజానా ఖాళీ ఉంది అంటూ అప్పు కుట్టడం లేదంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని ప్రభుత్వం వద్ద పైసలే లేనప్పుడు దేవాలయ నిర్మాణ పనులకు 198 కోట్లు ఎక్కడినుండి తెస్తారంటూ ప్రభుత్వం వద్ద నిధులు లేకుండా కాళేశ్వరం ఆలయం నిర్మాణం నిర్మాణ పనులు ఎలా చేస్తారని జిల్లా కలెక్టర్ ఖాతాలో 100 కోట్లు జమ చేస్తేనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు దానికి ఈ ప్రాంతంపై దేవాలయం పై అవగాహన లేని ఒక కాంగ్రెస్ నాయకుడు మదన్న ప్రెస్ మీట్ పెట్టిన ప్రదేశాన్ని శుద్ధి చేసి ఆలయం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు కాంగ్రెస్ నాయకులు శుద్ధి చేయాల్సింది మంత్రి శిలాఫలకాలు ఆవిష్కరణ చేసి నిర్మాణ పనులు చేయని ప్రదేశాల్లో శుద్ధి చేయాలని తెలిపారు శుద్ధి చేయాల్సింది కాళేశ్వరంలో కాదని ధన్వాడలో రహదారి నిర్మాణ పనులు చేపట్టి శుద్ధి చేయాలని పలుగుల గ్రామ ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను గమనించి పలుగుల రహదారి నిర్మాణ పనులు చేపట్టి ఆ ప్రాంతంలో శుద్ధి చేయాలని మంత్రి గెలిచిన వెంటనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం ఇచ్చారని ఆ ప్రదేశంలో శుద్ధి చేయాలని తెలిపారు మంచిగా ఉన్న దేవాలయంలో నిర్మాణ పనులు చేపట్టాల్సిన అవసరం ఏముంది అని ఈ ప్రాంత ప్రజలు ఆలోచన చేయాలని కోరారు ఈ ప్రాంతంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో బాధపడుతున్నారని వాటికి సంబంధించి అభివృద్ధి చేయాలని కోరారు. రానున్న కొన్ని నెలల్లో కాళేశ్వరంలో గోదావరి పుష్కరాలు జరుగుతాయని పుష్కరాలు జరిగే లోపు నిర్మాణ పనులు పూర్తి జరుగుతాయని ప్రశ్నించారు నిర్మాణ పనులు జరగకపోతే ఈ ప్రాంతానికి భక్తులు రారు అని దాంతో ఈ దేవాలయంపై ఆధారపడి జీవిస్తున్న ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు ఈ ప్రాంత స్థితిగతులపై అవగాహన లేనివారు వచ్చి మా నాయకుని పై ఆరోపణలు చేయడం మానుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్, మహిళ నాయకురాలు కేదారి గీత, నాయకులు అలీమ్, సుంకె మధు, ఆన్కారీ ప్రకాష్, తడకల రమేష్, పవన్, బాబురావు, ఇమ్మిడిశెట్టి రాజేందర్, తోపాటు పలురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూలీల పొట్ట కొడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

## బికెఎంయు జిల్లా కార్యదర్శి కర్రే లక్ష్మణ్



హసన్ పర్తి జూన్20 (వుదయం ప్రతినిధి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గ్రామీణ ప్రాంత కూలీల పట్ల వివక్ష చూపిస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రె. లక్ష్మణ్ తెలిపారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామం ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశాన్ని శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్) హనుమ కొండ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ కార్మిక సంఘం జిల్లా నాయకత్వ బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ మంది దళితులు సామాజికంగా వెనకబడ్డ తరగతుల వారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఈ పథకాన్ని కావాలనే కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం క్రమంగా నీరుగారిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కూలీల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. పని చేసే చోట కనీస సౌకర్యాలు అయిన మంచి నీళ్లు, నీడ వంటి సౌకర్యాలు మచ్చుకు కూడా లేవని, అధికార యంత్రాంగం తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం పై మండి పడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకైనా కనీస కూలి గిట్టడం లేదని, చేసిన పనికి సకాలంలో కూలీ డబ్బులు అందడం లేదని ఈ సందర్భంగా కూలీలు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే ఈ సమస్యల్ని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా కర్రె లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కొత్తగా అమలయ్యే వీబీజీ రాంజీ చట్టం కూలీలకు మరింత అన్యాయం చేయనున్నదని అందుకే పాత చట్టాన్ని యధావిధిగా అమలు అయ్యే విధంగా కూలీలంతా ఐక్యంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి నాయకులు శనిగరపు రాజుకుమార్, గిన్నారపు రాజు తదితరులతో పాటు గ్రామంలోని కూలీలు పాల్గొన్నారు.

# పీఎం పోషణ పకడ్బందీగా అమలు చేయాలి

మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్



పెద్దవంగర, జూన్ 20 (వుదయం ప్రతినిధి):ప్రభుత్వ పాఠశాలల్లో పీఎం పోషణ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. ప్రధానమంత్రి పోషణ శక్తి నిర్మాణ్‌హౌ పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కుక్-కమ్-హెల్పర్స్ (సీసీహెచ్‌లు)కు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం తో కూడిన భోజనం సకాలంలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పథకాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో చిట్యాల కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్ కుమార్, హెచ్‌ఎం కళాధర్, సీఆర్పీలు వేముల సంతోష్, నిరంజన్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య




పెద్దవంగర, జూన్ 20 (వుదయంహౌప్రతినిధి):
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహౌ 40 రకాల పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 7 రకాలకే పరిమితం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, కొనుగోలు కేంద్రాల ద్వారా అండగా నిలిచామని తెలిపారు. ప్రస్తుతం రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, సంజయ్ కుమార్, సునీల్ రెడ్డి, సుధీర్, వెంకన్న, సర్పంచులు వెంకన్న, పరుషరాములు, గుగులోత్ కవిత, పానుగోత్ కవిత, సుధాకర్, సమ్మయ్య, రవి, కృష్ణా రెడ్డి, బిక్షపతి, అనుదీప్, కార్తిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మే వ్యక్తి బైండోవర్

ఎస్సై ఎం సాంబమూర్తి



మహాదేవపూర్ జూన్ 20(వుదయం ప్రతినిధి)గుడుంబా అమ్మే వ్యక్తిని బైండోవర్ చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై ఎం సాంబమూర్తి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుదురుపల్లి గ్రామంలో అక్రమ గుడుంబా తయారీపై ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు తెలిపారు ఈ దాడులలో భాగంగా సుమారు 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు గుడుంబా అమ్మే గోగుల సమ్మయ్యను అదుపులోకి తీసుకొని బైండోవర్ చేసినట్లు తెలిపారు బైండోవర్ అయినా వ్యక్తి మళ్లీ గుడుంబా పెట్టి దొరికితే వారికి ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు లక్షలు లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు పోలీస్ శాఖ గుడుంబా తయారీపై కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ప్రజలందరూ ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని వెల్లడించారు.

# నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు.

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా.



ఖానాపురం, జూన్ 20 (వుదయం ప్రతినిధి):మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన ఇజ్జగిరి వెంకన్నసులోచన దంపతుల కుమారుని వివాహానికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రణా ప్రతాపరెడ్డి హాజరై నూతన వధూవరులు ఇజ్జగిరి మధుప్రవళికలకు పట్టు వస్త్రాలను అందజేసి నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అశోక్, రజనీకాంత్ రెడ్డి, హరి, పాపయ్య, ప్రశాంత్, దయాకర్, విఘ్నేష్ , సతీష్, రమేష్, ఖలీల్, ప్రవీణ్, అన్వేష్, భవాని శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

భూపాలపల్లి జూన్ 20(వుదయం విలేకరి)



నాలుగు దశాబ్దాల పాటు మంథని నియోజక వర్గంలో ప్రజా సంక్షేమమే, తమ కుటుంబ సంక్షేమంగా భావిస్తూ, అహర్నిశలు ప్రజల కోసమే పని చేస్తున్న దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శించే కనీస స్థాయి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధుకు లేదు అని బొమ్మపూర్ మాజీ ఉపసర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమనపల్లి ప్రభాకర్ రెడ్డి అన్నారు శనివారం అయన వుదయం ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులను తన రాజకీయ మనుగడ కోసమే పుట్ట మధు విమర్శించడం అలవాటు చేసుకున్నారు అని ఆరోపించారు మంథని నియోజకవర్గంలోనీ దక్షిణ కాశి శైవ క్షేత్రంగా విలాసిల్లుతున్న కాళేశ్వరాన్ని 200 కోట్ల అంచనాలతో అందంగా, ఆకర్షణీయంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా మంత్రి శ్రీధర్ బాబు నిర్మించ తలపెడితే కాలేశ్వరాన్ని ఏటీఎం లా వాడుకోవడానికి ఆలయ నిర్మాణం చేపడుతున్నారని పుట్ట మధు విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు ఇప్పటికైనా పుట్ట మధు అసత్య ఆరోపణలు మానుకోవాలని లేకుంటే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# చర్ల రాజకీయాల్లో కాంగ్రెస్ హవా..

బీఆర్ఎస్ నేతల చేరికలు కొనసాగుతున్నాయి



చర్ల, జూన్ 20:చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది. మాజీ సొసైటీ చైర్మన్ కొప్పునూడి బాబురావు, సీతాపతి రాజుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంకరాజు, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నాయకులు పార్టీలో చేరుతున్నారని నేతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న చిన్న నేరాలు లోకాదలాత్ రాజీ చేసుకోవచ్చు

జడ్జి బొమ్మతి భవాని




దమ్మపేట జూన్ 20 (వుదయం ప్రతినిధి):దమ్మపేట కోర్ట్ నందు లోకదాలత్ చైర్మన్ అయిన బొమ్మతి భవానీ ఆధ్వర్యంలో లోకదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో చిన్న చిన్న నేరాలు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకోవచ్చు,

అలాగే బ్యాంక్ లో లోన్ తీసుకున్నవారు చాలా కాలం నుంచి డబ్బులు కట్టలేని వారు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా కూడా ఈ లోకదాలత్ ద్వారా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళీ మోహన్,వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ సుధాకర్,

జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్ర బాబు, తామ బాల రాజు, సంజయ్, ఉదయ్ కుమార్ , భవానీ కృష్ణ యాదవ్,కాలం సంధ్యా రాణి,లోక్ అదాలత్ మెంబర్ టీ. అరుణ కుమారి, అశ్వారావుపేట సీఐ పింగళి నాగరాజు,పీపీ శ్రీధర్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండలం లో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు 62 దరఖాస్తులు.

## ఆయాల నియామకాలకు 15 దరఖాస్తులు.

## మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి



పర్వతగిరి , జూన్ 20 (వుదయం ప్రతినిధి): మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలోని ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్ల కోసం 62 దరఖాస్తులు రాగా, ఆయాల నియామకాల కోసం 15 దరఖాస్తులు ఈ నెల 19 వరకు అందినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని పర్వతగిరిలో ఇన్స్టక్టర్ కోసం 21 దరఖాస్తులు, ఆయా కోసం 3 దరఖాస్తులు, అన్నారం ఇన్స్టక్టర్ కోసం 14 దరఖాస్తులు, ఆయా కోసం 6 దరఖాస్తులు, కొంకపాక ఇన్స్టక్టర్ కోసం 13 దరఖాస్తులు, ఆయా కోసం 2 దరఖాస్తులు, ఏనుగల్లు ఇన్స్టక్టర్ కోసం 14 దరఖాస్తులు, ఆయా ఆయా కోసం 4 దరఖాస్తు అందినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి తెలిపారు.

# మానవ సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం!

- ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలి!
- లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. కె. చంద్రశేఖర్ ఆర్య
- ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ న్యూ శాయంపేట 'ఇన్‌స్టాలేషన్' కార్యక్రమం!

హనుమకొండ, జూన్ 20 (వుదయం ప్రతినిధి) : ఆపదలో ఉన్న ప్రతి మానవునికి సేవ చేయడమే లయన్స్ క్లబ్ పరమ లక్ష్యమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కె. చంద్రశేఖర్ ఆర్య పిలుపునిచ్చారు. హన్మకొండ న్యూ శాయంపేటలోని లయన్ భవన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ న్యూ శాయంపేట రెండవ 'ఇన్‌స్టాలేషన్' (నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం) కార్యక్రమం శుక్రవారం రాత్రి అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు.

**నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం**

లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ న్యూ శాయంపేట నూతన అధ్యక్షునిగా జన్నపరెడ్డి అశోక్ రెడ్డి, ప్రధాన



నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జన్నపరెడ్డి అశోక్ రెడ్డి

కార్యదర్శిగా ఉస్మాన్ పాషా, కోశాధికారిగా జూకంటి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేశారు. వీరితో పాటు క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల చేత కూడా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య , లయన్ రేవూరి రమణారెడ్డి లు లయన్స్ క్లబ్ నిబంధనల ప్రకారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేయించి, శుభాకాంక్షలు అందజేశారు.

**మానవ సేవయే మాధవ సేవ**

ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన, నిరుపేద వర్గాల అభ్యున్నతికి, ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సేవా దృక్పథంతో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టాలని, న్యూ శాయంపేట క్లబ్ కీర్తిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

నూతన అధ్యక్షుడు జన్నపరెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యులందరి సహకారంతో ఈ ప్రాంతంలో అనేక ఉచిత వైద్య శిబిరాలు, నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తామని అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ నరహరి సుధాకర్ రెడ్డి లయన్ ముచ్చ రాజిరెడ్డి, డాక్టర్ కే సుధాకర్ రెడ్డి, పాము శ్రీనివాస్ చొప్పరి సోమయ్య వెంకటసుబ్బయ్య శ్యాంసుందర్, వెంకట్ రెడ్డి, శారద, తిరునగరి నరేందర్, టి వి. రాజు గౌడ్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వివిధ క్లబ్బుల పదాధికారులు, న్యూ శాయంపేట క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంజా వనజ మృతిపై డీపీహెచ్ డా. రవీందర్ నాయక్ ఆరా

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 20 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న కుంజా వనజ మృతి ఘటనపై రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. రవీందర్ నాయక్ శనివారం జిల్లాకు విచ్చేసి సమగ్రంగా ఆరా తీశారు. సంఘటనకు సంబంధించిన వైద్య సేవలు, చికిత్స విధానం, రిఫరల్ ప్రక్రియ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డా. రవిబాబు, సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో సమావేశమై గర్భిణికి అందించిన వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించిన డైరెక్టర్, విధుల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకున్నాయో సమగ్ర విచారణ చేపట్టి నివేదికను త్వరితగతిన ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. మాతా-శిశు ఆరోగ్య సేవలు, కుటుంబ నియంత్రణ, టీకా కార్యక్రమం, అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల పనితీరు, సికిల్ సెల్ అనీమియా నియంత్రణ, క్షయవ్యాధి నిర్మూలన, కుష్ఠు వ్యాధి నివారణ, వెక్టర్ బోర్న్ వ్యాధుల నియంత్రణ తదితర కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ప్రతి కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాలను వంద శాతం సాధించాలని, పెండింగ్ అంశాలను వెంటనే పూర్తి చేయాలని డా. రవీందర్ నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్య సంస్థల్లో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో రిఫరల్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. మాతా-శిశు మరణాల నివారణలో ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్, డీసీహెచ్ఎస్ డా. రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డా. ప్రతాప్, డా. ప్రసాద్, డా. దినేష్, మోహన్, రామ్ ప్రసాద్, విప్లవ్ కుమార్, సలిత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 20 (వుదయం ప్రతినిధి) ఆదివారం నిర్వహించనున్న నీట్ -2026 ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు.

జిల్లాలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలైన టీజీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల పాల్వంచ, శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెం, సింగరేణి ఉమెన్స్ కళాశాల కొత్తగూడెంలలో కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు.

పరిశీలన సందర్భంగా రిజిస్ట్రేషన్ కౌంటర్లు, బయోమెట్రిక్ ధృవీకరణ కేంద్రాలు, పరీక్షా గదులు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ, జామర్ల ఏర్పాటు, అలారాలు, గోడ గడియారాలు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని, అవాంఛనీయ



సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షకు మొత్తం 1,128 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్-163 అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను పరీక్షా సమయాల్లో మూసివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని, విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని అభ్యర్థులకు సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ తనిఖీల్లో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్లు ధారా ప్రసాద్, పుల్లయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇల్లందు--భూపాలపల్లికి కొత్త ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

ఇల్లందు, జూన్ 20 (వుదయం) ఇల్లందు ఆర్టీసీ డిపో నుంచి భూపాలపల్లికి కొత్తగా ప్రత్యేక బస్సు సర్వీస్‌తో పాటు నైట్ అవుట్ సర్వీసును ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. డిపో ఆవరణలో డిపో మేనేజర్ వేమూరి సుభాషిని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ కిరణమిత్ర, వైస్ చైర్మన్ పెండ్యాల రాజు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సర్వీసులు భూపాలపల్లి వెళ్లే ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పిస్తాయని తెలిపారు. (

పయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జి సునీత, గ్యారేజ్ ఇన్‌చార్జి ఎన్.వి. నారాయణ, ఎస్‌వైఎస్ నాగరాజు, సెక్యూరిటీ సిబ్బంది, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# అధిక ధరకు యూరియా విక్రయం

## - ఫర్టిలైజర్ షాప్ లైసెన్స్ సస్పెండ

### రైతులను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరిక



సూర్యాపేట జూన్: 20 వుదయం ప్రతినిధి

అధిక ధరకు యూరియా విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాప్‌పై జిల్లా యంత్రాంగం కొరడా ఝుళిపించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మద్దిరాల మండలంలోని స్వర్ణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాప్‌ను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తుంగతుర్తి ఏడీఏ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి శుక్రవారం తనిఖీ చేశారు. యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తేలడంతో స్వర్ణ ఫర్టిలైజర్స్ షాప్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసినట్లు డీఏఓ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు ఎవరైనా రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియాను అందజేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అధికారులు స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలో ఈరోజు వరకు 18,845 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని, వ్యాగన్లు, రోడ్ మూవ్‌మెంట్ ద్వారా యూరియా నిరంతరం సరఫరా అవుతోందని తెలిపారు.

రైతులు ఆందోళన చెందవద్దని, అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని డీఏఓ సూచించారు. రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా విడతల వారీగా యూరియా బుక్ చేసుకుని తీసుకెళ్లాలని కోరారు. రైతులకు సరిపడా యూరియా అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు.

# ప్రాధాన్య రంగాలకు రుణాల పంపిణీ పెంచాలి

## రూ.8,914 కోట్ల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ

## కలెక్టర్ అంకిత్ ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 20 (వుదయం ప్రతినిధి) జిల్లాలో వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తదితర ప్రాధాన్య రంగాలకు రుణాల మంజూరును మరింత పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.

శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రాధాన్య రంగాల్లో రుణాల లక్ష్యాలు, సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్య రంగాల్లో రూ.4,945.28 కోట్ల లక్ష్యానికి గాను రూ.5,201.20 కోట్ల రుణాలు మంజూరై 105.18 శాతం ప్రగతి నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో రూ.3,899.28 కోట్ల లక్ష్యానికి గాను రూ.4,351.34 కోట్ల రుణాలు మంజూరై 111.59 శాతం ప్రగతి నమోదైంది.

పంట రుణాల పంపిణీలో లక్ష్య సాధన తక్కువగా ఉన్న బ్యాంకుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రైతులు తమ రుణాలను సకాలంలో



పునరుద్ధరించుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు.

రైతు భరోసా, ఆసరా పింఛన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యే నిధులను ఇతర రుణాల బకాయిల పేరుతో నిలిపివేయరాదని బ్యాంకు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వ్యవసాయ రంగంతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన రైతులు, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరగడానికి, ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా బ్యాంకులు మరింత చొరవ చూపాలని కోరారు.

స్వయం సహాయక సంఘాల రుణ అనుసంధానం, నిరర్థక ఆస్తుల తగ్గింపు, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలుపై కూడా సమావేశంలో సమీక్ష చేపట్టారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.8,914 కోట్ల లక్ష్యంతో రూపొందించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.4,593 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.889 కోట్లు, ఇతర ప్రాధాన్య రంగాలకు రూ.221 కోట్లు, ఇతర రంగాలకు రూ.3,211 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ప్రధాన బ్యాంకు సమన్వయ అధికారి రామిరెడ్డి, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారులు, భారతీయ రిజర్వు బ్యాంకు, జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జూన్ 23 న "రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్"



రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్
ప్రైవేట్, కార్పొరేట్ విద్యా మాఫియాకు బ్రాండ్ అంబాసిడర్ లా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి...
రేషనలైజేషన్ పేరుతో 23000 ప్రభుత్వ స్కూళ్ల మూసివేతకు కుట్ర...
ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీకి ప్రభుత్వం రెడ్ కార్పెట్...
అటకెక్కిన విద్యాహక్కు చట్టం...
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు...
ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు ఇంకా అందని స్కూల్ యూనిఫామ్స్...

మెదక్ జిల్లా నిజాంపేట మండలం వుదయం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతున్నది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ... ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ABVP ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లుగా ABVP రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ తెలిపారు.ఈ సందర్భంగా బండారి ప్రశాంత్ మాట్లాడుతూ" రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తున్నాడని, అందుకే రేషనలైజేషన్ పేరుతో 23000 ల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం కు కంకణం కట్టుకున్నాడని,ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని విద్వేవ చేశారు.వెంటనే ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో పేద విద్యార్థులకు ఉచితంగా 25% సీట్లను అందించే విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ లేకుండా నడుస్తున్నాయని కావున ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక పర్మిషన్ పేరు మీద పలు బ్రాంచులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ సరస్వతి నిలయాలు లాంటి పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్న వంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అదేవిధంగా గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని,NEP 2020ని,విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలలు రీ ఓపెన్ అయిన ఇంతవరకు విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో "బ్రేక్ ఫాస్ట్ స్కీమ్" ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడి పెట్టాలని,ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడీని నియంత్రించి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.విద్యార్థి వ్యతిరేక విధానాల కు పాల్పడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న ఏబీవీపీ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చింది. కావున విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రైతుల వడ్లు పూర్తిగా కొనాలి



**వికారాబాద్ జిల్లా**

పరిగి పట్టణ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న నీళ్ల నిధుల నియామకాల కోసమే, తెలంగాణ రాక మునుపు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉండేది, కేసీఆర్ గారు అధికారంలో వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మరియు పాలమూరు రంగారెడ్డి 90% పూర్తి చేసి వేగంగా పూర్తి చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిలిపారు మిషన్ కాకతీయ పేరుతో రాష్ట్రంలో 45 వేల చెరువులను బాగు చేయించారు దాంతో తెలంగాణలో వరి అధికంగా పండించడం ప్రారంభించారు తెలంగాణ రాకముందు 60 లక్షల మెట్రిక్ టన్నులు పండే వరి తెలంగాణ వచ్చిన తర్వాత కోటి దాటి కోట్ల మెట్రిక్ టన్నులు పండుతుంది దానికి కారణం కొత్త ప్రాజెక్టులు నిర్మించడం పాత ప్రాజెక్టులను పూర్తి చేయడం బీమా నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులు గత ప్రభుత్వంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చేవారు పండించిన పంటను చివరి గింజ వరకు కొనడం జరిగింది కరోనా సమయంలో కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు 25% కూడా కొనుగోలు చేయలేదు కేవలం పత్రికా ప్రకటనలు మాత్రమే కొంటున్నామని ఇస్తున్నారు ప్రభుత్వం కొనుగోలు చేయడంలో అలసత్వం చేయడం వల్ల నిన్న మొన్న పడిన వర్షాల కు ధాన్యం కూడా తడిసిపోయింది ఇప్పటివరకు ఏ కొనుగోలు కేంద్రంలో కూడా సంపూర్ణంగా వడ్లు కొనుగోలు చేయలేదు ఇప్పటివరకు సంవత్సరానికి మూడుసార్లు ఇస్తామన్న రైతు బంధు లేదు రైతు భరోసా లేదు రైతు బీమా లేదు 24 గంటల కరెంటు లేదు యూరియా సప్లై సరిగ్గా లేదు రుణమాఫీ పూర్తిగా చేయలేదు ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేకిగా పనిచేస్తుంది కాబట్టి వెంటనే ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని యూరియాను సరిపోయిన విధంగా వెంటనే సప్లై చేయాలి రైతులను తగిన విధంగా ప్రభుత్వం పట్టించుకోకపోతే వెంటనే బీఆరెస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలియజేశారు సమావేశంలో బీఆరెస్ నాయకులు పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్ మండల మాజీ ఎంపీపీ కరణం రవీంద్రరావు, ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# నీట్ (యూజీ)–2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**- అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి**
**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, జూన్ 20:--వుదయం.**

నేడు (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి: * ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు* ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు* రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో* పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే పాటించాల్సిన సూచనలు: (Do's)* అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి* ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి నిషేధిత వస్తువులు: (Don'ts)* స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు* ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదుఅభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు.పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం (కాండిడేటర్) రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు.అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
నీట్ (యూజీ)-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

# రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు

**మహబూబ్ నగర్ జూన్ 20**
**(వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్, హైదరాబాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరవరాల సంస్థ కార్యాలయం లో పని చేస్తున్న ఈ. భాస్కర్ రావు, జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్), రహ్మాన్, టెక్నికల్ అసిస్టెంట్, సంతోష్, ఈటీఎఫ్ లతో కూడిన అధికారుల బృందం, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ అధికారి ఎ. రవి నాయక్, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాజీవ్ రెడ్డి, దేవరకద్ర ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్తియాజుద్దీన్‌లతో కలిసి శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీసీ బాలికల కళాశాల వసతి గృహం, రేషన్ షాప్ నెం .13తో పాటు దేవరకద్ర మండలంలోని కేజీబీవీ పాఠశాల, అమ్మాపూర్, రేషన్ షాప్ నెం.9లను ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు.ఈ సందర్భంగా సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించేందుకు బియ్యం నమూనాలను సేకరించారు. తనిఖీ బృందం విద్యార్థులు ,లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంది.విద్యార్థులు ప్రవండటానికి అనుకూలంగా ఉండటంతో పాటు రుచికరంగా ఉండి ఎలాంటి వృథా లేకుండా వినియోగిస్తున్నామని తెలిపారు. అందువల్ల ముడి బియ్యం (రా రైస్)కు బదులుగా ప్రస్తుతం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్‌ను కొనసాగించాలని వారు కోరారు.
రాష్ట్రంలోని పాఠశాలలు, వసతి గృహాలకు నాణ్యమైన స్టీమ్ రైస్‌ను సరఫరా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు ,లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు తనిఖీ బృందం పేర్కొంది.

# ఆర్.టి.సి. బస్సులు ఉచిత ప్రయాణ సౌకర్యం నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు



**- అభ్యర్థులు పరీక్ష కు జారీ చేసిన అడ్మిట్ కార్డ్ తీసుకోరావాలి**

***మహబూబ్ నగర్ 20జూన్ (వుదయం బ్యూరో)**

జూన్ 21న జరుగనున్న నీట్ 2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తానీట్ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదు ఆదివారం జూన్ 21న జరగనున్న NEET2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి డి.జానకి తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలు మొత్తం 4291 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా, విద్యార్థులందరికీ RTC రవాణా శాఖ తరఫున ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా, ఎటువంటి అంతరాయాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. NEET పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్/అడ్మిట్ కార్డ్‌లో పొందుపరిచిన అన్ని సూచనలు తప్పనిసరిగా చదివి, నిబంధనలను పాటించాలని తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కనీసం 2 గంటల ముందుగానే చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, 1:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరినీ అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు నిర్వహించబడుతుంది పరీక్ష రోజున ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అభ్యర్థులు తొందరగా పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలి సూచించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, బుక్ స్టాల్లు/బుక్ సెంటర్లు పరీక్ష సమయంలో మూసివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులు తప్పనిసరిగా:అడ్మిట్ కార్డ్ /హాల్ టికెట్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడీ ప్రూఫెంట తీసుకురావాలని తెలిపారు. బాడీ పరిశీలన లేకుండా ఏ అభ్యర్థినీ పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు.అభ్యర్థులు సాధారణ దుస్తుల్లో రావాలని,ఆభరణాలు, మెటల్ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధరించకూడదని తెలిపారు. అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు,పుస్తకాలు,నోట్స్, స్టడీ మెటీరియల్ వంటి నిషేధిత వస్తువులు తీసుకురాకూడదని తెలిపారు. అదేవిధంగా, PwBD (Persons with Benchmark Disabilities) కేటగిరీకి చెందిన అభ్యర్థులు లేదా NTA నిబంధనల ప్రకారం స్క్రైబ్ (Scribe) సౌకర్యం పొందే అభ్యర్థులకు పరీక్ష సమయానికి అదనంగా 1 గంట సమయం (Compensatory Time) కల్పించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,డి.ఆర్.ఓ. ఏ.నిర్మల, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్, నోడల్ అధికారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో భారీగా కేసుల పరిష్కారం




**సంగారెడ్డి, జూన్ 20:వుదయం**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (DLSA) ఆధ్వర్యంలో, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (NALSA), తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (TSLSA) మార్గదర్శకాల మేరకు శనివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి. భవాని చంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సులభమైన, వేగవంతమైన న్యాయం అందించడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు పరస్పర అంగీకారంతో వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించే వేదికగా లోక్ అదాలత్ పనిచేస్తుందన్నారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ఎలాంటి కోర్టు ఫీజు ఉండదని, ఇప్పటికే చెల్లించిన కోర్టు ఫీజు కూడా తిరిగి చెల్లించబడుతుందని వివరించారు.లోక్ అదాలత్ అవార్డు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై అప్పీల్ అవకాశం ఉండదని తెలిపారు. రాజీ చేయదగిన పోలీసు కేసులు, భార్యాభర్తల మధ్య చిన్నపాటి వివాదాలు, బ్యాంకు, ఎక్సైజ్ తదితర కేసులను ఇరువర్గాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్నచిన్న తగాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవడం కంటే సామరస్యపూర్వకంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి సతీష్ కుమార్, పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీలేఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి డీవీఆర్ తేజు కార్తీక్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి బి. దీప్తి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమా, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. ధనలక్ష్మి, ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి టి. దుర్గారాణి, ప్రత్యేక ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి అమిసి జాజియాన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. సంజీవరెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ జి. ప్రభుధాన్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు, బ్యాంకు అధికారులు హాజరయ్యారు.

# కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ

**మల్దకల్ జూన్ 20**
**(వుదయం ప్రతినిధి)**



మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి కళాశాల అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గద్వాల శాసనసభ్యులు సహకారంతో రాబోయే రోజుల్లో కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం కళాశాలకు ప్రభుత్వం నుండి విడుదలైన 12 లక్షల రూపాయలతో కళాశాల పైకప్పు, పెచ్చులు పడకుండా నివారించడం కోసం మొత్తం పైభాగంలో కాంక్రీట్ పరిచినట్లు, కళాశాల తరగతి గదులు మరమ్మత్తులు ముఖ్యంగా గోడలు, కిటికీలు సరి చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా కళాశాలలో గ్రీన్ బోర్డులు, కొంత ఫర్నిచర్ తో పాటు తరగతి గదుల్లో మొత్తానికి రంగులు వేయించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేని కలిసిన సందర్భంగా కళాశాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు వివరించి ఇంకా ఈ కళాశాలలో నెలకొన్న సమస్యలు ముఖ్యంగా రోడ్డు మట్టానికి కళాశాల దిగువన ఉన్నందున దీనిని సరి చేయడానికి ఎర్ర మట్టితో చదునుచేయడం, రక్షణ కోసం కారిడార్లు గ్రిల్స్ వేయించడం, కళాశాల వెనుక భాగాన ఉన్న పెద్ద కాలువను కాంక్రీట్ తో నిర్మించడం వంటి వాటిపైన ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూడా అతి తక్కువ కాలంలోనే కళాశాల అభివృద్ధి కొరకు ప్రిన్సిపాల్ ప్రయత్నం చేయడాన్ని అభినందిస్తూ తప్పకుండా వీలైనంత త్వరలోనే మట్టి వేసి కళాశాల ప్రాంగణాన్ని చదును చేయడం, ఇతర ఆభివృద్ధి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని ప్రిన్సిపాల్ కి హామీ ఇచ్చినట్టు ఆమె పత్రిక ముఖంగా తెలియజేశారు.

# అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**గద్వాల జూన్ 20**
**(వుదయం కరస్పాండెంట్)**



ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐజ మండలంలోని వేణు సోంపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు,పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధనపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, కేంద్రాలను పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర గ్రామాభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందించాలని, గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమ అంగడిలో ద్వేషపు వ్యాపారం

**- మైనారిటీ డిక్లరేషన్ ఎప్పుడు నెరవేర్చబడుతుంది ?**

**మహబూబ్ నగర్ జిల్లా**
**(వుదయం బ్యూరో )**

శనివారం మహబూబ్ నగర్లో మైనారిటీ సంక్షేమ మంత్రి అజర్ ఉద్దీన్ రాకముందు నగరంలో ముఖ్యమైన కూడలి దారిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయబడ్డాయిముస్లింలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని ఆరోపణలు వచ్చాయి. హోర్డింగ్స్‌లో "ముస్లింలకు కాంగ్రెస్ చేసిన ద్రోహం"... రాహుల్ గాంధీ ప్రేమాంగడిలో ద్వేషపు సరకులు, మైనారిటీ డిక్లరేషన్ ఎప్పుడు నెరవేర్చబడుతుంది ? ఎలక్షన్ సమయంలో మైనారిటీలకు చేసిన ముఖ్యమైన హామీలను అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని, అందులో భాగంగా మైనారిటీల ప్రకటనను తగల బెట్టడాన్ని ఆ హోర్డింగ్‌లు ప్రశ్నించాయి. ఈ హోర్డింగ్‌లు నగరంలో రాజకీయ వేడిని పుట్టిస్తున్నాయి.

# మూన్‌రే ఫార్మసీ ప్రిన్సిపాల్‌కు అవార్డు




**షాద్నగర్ న్యూస్ 20**
**వుదయం ప్రతినిధి**

హైదరాబాద్‌లోని ది పార్క్ హోటల్, సోమాజిగూడలో ప్లస్ నైన్‌వన్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్ - 2026లో రాయికల్ శివారులోని మూన్‌రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుని సంస్థకు గౌరవం తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మూన్‌రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. బి. రాజ్ కుమార్ విద్యారంగంలో విశిష్ట సేవలు, సంస్థ అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు మరియు నాయకత్వ ప్రతిభకు గుర్తింపుగా ప్రిన్సిపాల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్" అవార్డు ప్రదానం చేయబడింది.అదేవిధంగా, సంస్థ డైరెక్టర్ శ్రీ కె. సాయి కృష్ణ విద్యా రంగంలో విశేష కృషి, నాణ్యమైన విద్యాభివృద్ధి, విద్యా పరిపాలనలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేయబడింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా *డా. బుద్ధ చంద్రశేఖర్, చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, AICTE, భారత ప్రభుత్వ విద్యాశాఖ, ప్రొఫెసర్ డా. వి. బాలకిష్టారెడ్డి, ఛైర్మన్, తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (TGCHE)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. బి. రాజ్ కుమార్ మరియు శ్రీ కె. సాయి కృష్ణ మాట్లాడుతూ, ఈ అవార్డులు తమ వ్యక్తిగత విజయాలు మాత్రమే కాకుండా మూన్‌రే విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థుల సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మూన్‌రే విద్యా సంస్థల చైర్మన్ శ్రీ కె. పర్వత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, సంస్థకు లభించిన ఈ ద్విగుణీకృత గౌరవం మరింత ఉత్తమ విద్యా సేవలు అందించేందుకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.సంస్థ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు శ్రేయోభిలాషులు డా. బి. రాజ్ కుమార్ శ్రీ కె. సాయి కృష్ణ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



**కోహెడ, జూన్ 20:**
**(వుదయం ప్రతినిధి)**

కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన పొన్నాల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బస్వరాజ్ శంకర్ రెండు బియ్యం బస్తాలను అందజేశారు. బస్వరాజ్ శంకర్ పంపించిన బియ్యం బస్తాలను తీగలకుంటపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కోతి ఉదయభాస్కర్, వార్డు సభ్యురాలు నక్క పరమేశ్వర్ రెడ్డి, హుస్నాబాద్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి, ఇట్టిరెడ్డి భగవాన్ రెడ్డి ,తాడిచెట్టు రాజు, గుడిపల్లి అంజయ్య, పొన్నాల మల్లయ్య, పొన్నాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగీతం దివ్య ఔషధం ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం



**నారాయణపేట టౌన్**
**జూన్ 20(వుదయం ప్రతినిధి)**

సంగీతం ఓ దివ్య ఔషదమని సృష్టిలో ప్రతి జీవిని ఓలా లాడించే మహోన్నత శక్తి సంగీతానికి ఉందని చిన్నారులు చదువు తో పాటు సంస్కృతి సాంప్రదాయ సంగీతాన్ని నేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి మనోహర్ ప్రసాద్ గౌడ్ , జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షు రాలు గీత విశ్వ నాథ్ అన్నారు. శనివారం బాలకేంద్రంలో ఎస్పి బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వినాయక సరస్వతి నట రాజ స్వామి వార్ల చిత్రపటాలతో పాటు సంగీత వాయి ధ్యపరికరాలకు పూజలు నిర్వహించి ప్రముఖ హార్మోని వాద్యకారులు వసంత్ కుమార్ సీతార్ వాయిధ్య కారులు సువర్ణను పూల మాల శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పండ్లు మిఠాయిలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో బండి నాగరాజు లాలు షీటీం అధికారి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ కార్యాలన్ని ప్రారంభించిన కె హెచ్ అర్

**కుత్బుల్లాపూర్, జూన్ 20,**
**(వుదయం ప్రతినిధి ),**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో సెక్యూరిటీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని సెక్యూరిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్ధన్ రావు, భాష, శంకర్రావు, కిరణ్, విక్రం తదితరులు పాల్గొన్నారు.